క్లుప్తంగా

వందశాతం కంటి పరీక్షలు నిర్వహించాలి



కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీవో వినోద్

మేడిపెల్లి: గ్రామాల్లో నిర్వహించే కంటివెలుగు పరీక్షలు వందశాతం నిర్వహించాలని కోరుట్ల ఆర్డీవో వినోద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో 13రోజులుగా కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడంతో వారిని సేవలను అభినందించారు. సర్పంచ్ అభిలాష్, వార్డుసభ్యులు, డాక్టర్ వనజ పాల్గొన్నారు.

ఇంటింటికీ పూలమొక్కలు పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ పద్మ

కోరుట్ల: పట్టణంలోని 16వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బలిజ పద్మ–రాజిరెడ్డి మంగళవారం ఇంటింటికీ పూలమొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ హరిత హారంలో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య–అనిల్ ఆదేశాలతో మొక్కలు పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్పీ పావని, బీఆర్‌ఎస్ పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్, నాయకులు చిన్నయ్య, ఉయ్యాల శేఖర్, గోరుమంతుల సత్తయ్య, సామల్ల వేణుగోపాల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ వర్గాల సంక్షేమమే ధ్యేయం



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ రాజేశ్

మల్లాపూర్: రాష్ట్రంలోని మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని ఎంపీటీసీ ఆకుతోట రాజేశ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మసీద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన నిరుపేద ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. నాయకులు ఎండీ.మహబూబ్, మసీద్ కమిటీ నాయకులు ఎండీ.మహబూబ్, ఎండీ.రఫీ పాల్గొన్నారు.

అవగాహన సదస్సును విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

పెగడపల్లి: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 12న నిర్వహించే అవగాహన సదస్సుకు మండలంలోని గొల్ల, కుర్మ యాదవులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు యాదినవేని తిరుపతియాదవ్ కోరారు. ఈ మేరకు అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత పంపిణీ చేసే గొర్రెల యూనిట్లు, వాటి పెంపకం, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వినియోగంపై ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మండల పశువైద్యాధికారి విక్రమ్, యాదవ సంఘం నాయకులు పాశం తిరుపతియాదవ్, పలుమారు విజయ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో ముస్లింలు

కోరుట్ల: పట్టణంలోని జువ్వాడి భవన్‌లో టీపీసీసీ నాయకులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, మల్లాపూర్ మాజీ జెడ్పీటీసీ జలపతిరెడ్డి, నాయకులు సత్యనారాయణగౌడ్, మహిపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మహమ్మద్ బారి, యాకుబ్, రియాజ్, నసీర్ పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే జయంతి



జగిత్యాలటౌన్: జిల్లా గ్రంథాలయంలో..



కథలాపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

కథలాపూర్/పెగడపల్లి/కోరుట్లరూరల్/మల్లాపూర్/జగిత్యాలరూరల్/ఇబ్రహీంపట్నం/మేడిపెల్లి/ధర్మపురి/జగిత్యాలఅగ్రికల్చర్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.



కోరుట్లరూరల్: నివాళి అర్పిస్తున్న యువకులు



ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో..



గొల్లపల్లి: నివాళి అర్పిస్తున్న నాయకులు



ధర్మపురిలో నివాళి..



జగిత్యాలఅగ్రికల్చర్: ఎన్పీడీసీఎల్ ఆఫీస్‌లో..

ప్రారంభానికి సిద్ధంగా బస్తీ దవాఖానా

- పేద ప్రజలకు అందనున్న మెరుగైన వైద్యం
- రూ.13లక్షల వ్యయంతో నిర్మాణం
- అందుబాటులో ఒక డాక్టర్, స్టాఫ్‌నర్సు, ఏఎన్‌ఎం, ల్యాబ్ టెక్నీషియన్..



ప్రారంభానికి సిద్ధమైన రాయికల్ బస్తీ దవాఖానా

రాయికల్: రాష్ట్రంలో ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజల కోసం మరింత మెరుగైన వైద్యం అందించేందుకు సరికొత్తగా బస్తీ దవాఖానాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. అన్నిరకాల హంగులతో ప్రారంభానికి రాయికల్ బస్తీ దవాఖానా సిద్ధమైంది.

నిర్ధారణ పరీక్షలు..

రాయికల్ పట్టణంలో దాదాపు రూ.13లక్షల వ్యయంతో పేద ప్రజల కోసం అన్ని రకాల సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ దవాఖానాను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఇందులో ఒక వైద్యుడు, ఒక స్టాఫ్‌నర్సు, ఒక ఏఎన్‌ఎం, ల్యాబ్ టెక్నీషియన్ నిత్యం అందుబాటులో ఉంటారు. మందులు, రోగ నిర్ధారణ పరీక్షల కిట్లు, రోగులకు ఓపీ సేవలు, గర్భిణులు, బాలింతలకు అవసరమైన పరీక్షలు, అత్యవసర టీకాలు, మందులు ఉచితంగా అందిస్తారు. ఇటీవల బస్తీ దవాఖానా నిర్వహణకు అవసరమైన బల్లలు, కుర్చీలు, రిఫ్రిజిరేటర్, కంప్యూటర్, ఇతర ఫర్నిచర్ వంటివి ఏర్పాటు చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక సౌకర్యాలతో నూతన మూత్రశాలలు నిర్మించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చవుతున్నా.. నేటి రోజుల్లో బస్తీలలో నివసించే పేదలకు అత్యవసర పరిస్థితుల్లో ఈ బస్తీ దవాఖానాలు ఉపయోగపడనున్నాయి.

ప్రారంభానికి ఏర్పాట్లు చేశాం



రాయికల్ బస్తీ దవాఖానా ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు చేశాం. మరో రెండు, మూడు రోజుల్లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నాం. బస్తీ దవాఖానా అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

– సంతోష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

ప్రశ్నించడం కాదు.. పనిచేయడం కావాలి

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



అరగుండాల ప్రాజెక్టు పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీచైర్‌పర్సన్

సారంగాపూర్: ప్రతిపక్షంలో ఉండి ప్రశ్నించడం కాదు.. మంచి పనికి సూచనలు సలహాలు ఇస్తూ అభివృద్ధికి సహకరించాలని జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం తాళ్లధర్మారం గ్రామంలో రూ.1.41కోట్లతో నిర్మిస్తున్న అరగుండాల ప్రాజెక్టు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరగుండాల ప్రాజెక్టు పూర్తయితే 3500 ఎకరాలకు సాగునీరు అందుతుందని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎంపీపీ మసర్తి రమేశ్, జెడ్పీటీసీ పాత పద్మ, ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, విండో చైర్మన్ పొల్సాని నవీన్‌రావు, డీఈ చక్రూనాయక్, మాజీ జెడ్పీటీసీలు కొల్ముల రమణ, ముక్క శంకర్, సర్పంచ్‌లు మేను ఏసుదాసు, నల్ల మహిపాల్‌రెడ్డి, చిక్రం సుగుణ, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నారపాక రమేశ్ పాల్గొన్నారు..

కొల్వాయిలో విస్తృత పర్యటన..

బీర్‌పూర్ మండలంలో సోమవారం రాత్రి బస చేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీచైర్‌పర్సన్ వసంతతో కలిసి కొల్వాయిలో విస్తృతంగా పర్యటించారు. రూ.2.10 లక్షల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సారంగాపూర్ మండల కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయానికి అద్దె యంత్రాలను ఇచ్చే కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుర్రాల రాజేందర్‌రెడ్డి, ఏఎంసీ రాజయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో కార్యదర్శులే ప్రధానం

జగిత్యాలరూరల్: గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులే ప్రధానమని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

చెక్‌డ్యామ్‌లతో తాగు, సాగునీటి కొరతకు చెక్



రైతులతో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

మల్లాపూర్: పెద్దవాగుపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తాగు, సాగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని చిట్టాపూర్ శివారులోని పెద్దవాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పెద్దవాగు జలాలు గోదావరి నదిలో కలవడంతో తీరప్రాంత ప్రజలకు తాగు, సాగు నీటి కొరత ఏర్పడుతోందని గ్రహించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చెక్‌డ్యామ్‌ల నిర్మాణాల కోసం ప్రభుత్వానికి విన్నవించారు. దీంతో పెద్దవాగుపై సుమారు 10కి పైగా చెక్‌డ్యామ్ నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, డైరెక్టర్ సురకంటి అంజిరెడ్డి, రైతులు సురకంటి హన్మాండ్లు, బాలసాని నర్సాగౌడ్, నోముల రాజరెడ్డి, హన్మాండ్లు పాల్గొన్నారు.

బీజేపీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

మేడిపెల్లి: గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ బూత్ స్వశక్తి ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన మండల బూత్‌స్థాయి సమావేశంలో మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతాపరామక్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కారండ్ల మధుకర్, మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్, దశరథరెడ్డి, గోష్కి మధు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎస్సెస్సీ పరీక్షలు



ఇబ్రహీంపట్నంలో విజయ సంకేతం చూపుతున్న విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోదూర్, ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్‌లో మంగళవారంతో పదో తరగతి పరీక్షలు ముగిశాయి. విద్యార్థులు చివరిరోజు ఆనందంతో విజయసంకేతం చూపుతూ బయటకు వచ్చారు.

ఆరోగ్య మహిళ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి



కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

ధర్మపురి: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ వైద్యులకు సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమానికి ఎంపికైన మండలంలోని నేరెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు ఈ కార్యక్రమంలో నయమవుతాయన్నారు. ఈ కార్యక్రమం ప్రతీ మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య బృందంతో నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం మండలంలోని నేరెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించారు. ఎంపీవో నరేశ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

అంబేడ్కర్ జయంతిని విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

రాయికల్: జిల్లా కేంద్రంలో 14వ తేదీన నిర్వహించే అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ కాయితి శంకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం రాయికల్‌లో అంబేడ్కర్ చౌరస్తాలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. రాష్ట్ర నాయకులు చెంగలి గంగాధర్, జిల్లా నాయకులు బాపురపు నర్సయ్య, నాయకులు చింతకుంట సాయికుమార్, రెడ్డి, సుమన్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీకెమెరాలది ముఖ్యపాత్ర



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ

ఇబ్రహీంపట్నం: ఒక సీసీకెమెరా వందమంది పోలీసులతో సమానమని మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరు సీసీకెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణలో, నేర పరిశోధనలో సీసీ కెమెరాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. మిగతా గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సహకరించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను సీఐ సన్మానించారు. ఎస్సై ఉమాసాగర్, సర్పంచ్ మహేశ్, ఏఎస్సై రాములు, సిబ్బంది, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి



నివాళి అర్పిస్తున్న సాంబారి ప్రభాకర్

మల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాంబారి ప్రభాకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని బీజేపీ మండలశాఖ కార్యాలయంలో నిర్వహించిన జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని నివాళి అర్పించారు. బీజేపీ నియోజకవర్గ ప్రభారి రామ్ సుధాకర్, మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి మోకు రాజేందర్, బూత్ అధ్యక్షులు గోల్కొండ ప్రవీణ్, రెబ్బస్ సంజీవ్, రణవేని స్వామి, గంగారెడ్డి, కోట లక్ష్మి, గంగరాజు, గడ్డం నవీన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, భీమన్న, ఓదెలు, తిరుపతి, సాయిరాం పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఐ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు

మేడిపెల్లి: మండల కేంద్రంలో మంగళవారం ప్రజా చైతన్యయాత్రలో భాగంగా సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికీ సీపీఐ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వెన్న సురేశ్, మండల కార్యదర్శి మునుగురు అనుమతి, గంగాచారి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పిండమార్పిడి ద్వారా సాహివాల్ జాతి ఆవుల అభివృద్ధి



పిండమార్పిడి చికిత్స చేస్తున్న డాక్టర్లు

ధర్మపురి: పశువుల్లో పిండమార్పిడి ద్వారా సాహివాల్ జాతి ఆవుల అభివృద్ధిని పెంపొందించవచ్చని కోరుట్ల పశు వైద్య కళాశాల డాక్టర్లు కీర్తన, ఫరీన్ అన్నారు. ఈ మేరకు మండలంలోని గోవిందుపల్లె గ్రామంలో మంగళవారం కోరుట్ల పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువుల్లో చేపడుతున్న ఈ పిండమార్పిడి విధానానికి రైతులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజన్న, ఎంపీటీసీ రెడ్డవేని సత్యం, మండల పశు వైద్యాధికారి రాజేందర్‌రెడ్డి సహాయక సిబ్బంది ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాలను వినియోగించుకోవాలి

ఇబ్రహీంపట్నం: కంటి వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జాజాల భీమేశ్వరి, జెడ్పీటీసీ భారతి కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని అమ్మక్కపేటలో కంటివెలుగు వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించారు. ఎంపీడీవో ప్రభు, సర్పంచ్ దివ్యవాణి, ఎంపీవో కృపాకర్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్యాల మండల కేంద్రంలో..

మల్యాల: మండల కేంద్రంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఎంపీపీ మిట్టపల్లి విమల, మండల ప్రత్యేకాధికారి సురేశ్‌కుమార్ ప్రారంభించారు. ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, రైతుబంధు సమితి అధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

శిశుమందిర్‌లో గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులతో సీఐ ప్రవీణ్

కోరుట్ల: పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ప్రబంధకారిని అధ్యక్షుడు వేముల రవికిరణ్, కార్యదర్శి చంద్రమోహన్, చెట్‌పల్లి శంకర్, పెండెం గణేశ్, అందె శివప్రసాద్, నీలి శ్రీనివాస్, ప్రధానాచార్యులు నితిన్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల: మండలంలోని ముత్యంపేట గ్రామం కొండగట్టు సబ్‌స్టేషన్‌లో బుధవారం మరమ్మతు పనుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

✦ 'రాజరెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం'

రాయికల్: మండలంలోని మైతాపూర్ గ్రామంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు దుంపల రాజరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్వయంగా కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఓదార్చారు. పార్టీ కుటుంబ సభ్యులకు అండంగా ఉంటుందని ధీమా ఇచ్చారు.

✦ 16న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

గొల్లపల్లి: గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి నుంచి పదో తరగతిలో సీట్ల భర్తీకి 16న ప్రవేశ పరీక్ష ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్‌కుమార్ తెలిపారు. 6వ తరగతి పరీక్ష సమయం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతికి మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

✦ సీసీరోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

మల్లాపూర్: మండలంలోని సిరిపూర్‌లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ భూక్య గోవింద్‌నాయక్ పరిశీలించారు. స్థానిక వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి తెప్పోత్సవం



స్వామివారి ఉరేగింపులో భక్తులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ గ్రామంలో శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అంగరంగ వైభవంగా స్వామివారి తెప్పోత్సవం నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి గ్రామ శివారులోని పెద్ద చెరువు వరకు స్వామివారిని భక్తిశ్రద్ధలతో పల్లకిలో ఉరేగింపుగా తీసుకెళ్లి అర్చకులు చక్రపాణి మాధవచారి ఆధ్వర్యంలో తెప్పోత్సవం నిర్వహించారు. ఈ మేరకు బుధవారం శ్రీలక్ష్మీవేంటేశ్వరస్వామి కల్యాణం, అన్నదానం నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. సర్పంచ్ దొంతుల శ్యామల, ఎంపీటీసీ పొనకంటి వెంకట్, గ్రామాభివృద్ధి సభ్యులు ధనుంజయ్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, చిన్నయ్య, నర్సయ్య, అర్చకులు దివాకర్‌చార్యులు, ప్రవీణ్‌శర్మ పాల్గొన్నారు.